నిజం మా నైజం..!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 03 సంచిక: 176 శనివారం, 19 అక్టోబర్, 2024 పేజీలు - 8 వెల : 3/-







# తొలిమెట్టు తడబాటు..




- విద్యా సామర్థ్యాలను మెరుగుపరిచే ఉద్దేశ్యంతో విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమం
- జిల్లాలో నామమాత్రంగా అమలవుతోంది.
- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం లక్ష్యం నీరుగారుతోంది.
- కరోనా మహమ్మారి విద్యా రంగంలో తీవ్ర ప్రభావాన్ని చూపింది.

మంచిర్యాల, అక్టోబరు 18 చదువులో వెనుకబడిన విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను మెరుగుపరిచే ఉద్దేశ్యంతో విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమం జిల్లాలో నామమాత్రంగా అమలవుతోంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం లక్ష్యం నీరుగారుతోంది. కరోనా మహమ్మారి విద్యా రంగంలో తీవ్ర ప్రభావాన్ని చూపింది. పాఠశాల విద్యలో విద్యార్థులు వారి వారి తరగతులకు చెందిన సామర్థ్యాలను సాధించగలిగినపుడే నాణ్యమైన విద్య సాకారమవుతుంది. కరోనా కాలంలో ఆన్‌లైన్ తరగతుల ద్వారా ఇంట్లోనే చదుకోవలసిన పరిస్థితి వచ్చింది. పాఠశాల విద్య తిరిగి గాడిలో పడిన తర్వాత చిన్నారుల్లో విద్యా సామర్థ్యాలను పరిశీలిస్తే దారుణంగా పడిపోయినట్లు గుర్తించారు. విద్యార్థుల్లో చదవడం, రాయడం. అక్షరాలను గుర్తించడం, లెక్కలు చేయడం రానివారు అనేక మంది ఉన్నట్లు ఒక అధ్యయనంలో తేలింది.

దీనిని గుర్తించిన విద్యాశాఖ అటువంటి విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను పెంచాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా 2022-23 విద్యా సంవత్సరం నుంచి తొలిమెట్టు (ఎఫ్ఎల్ఎన్) పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. గతేడాది ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయడంతో పిల్లల్లో విద్యా సామర్థ్యాలు కొంత మెరుగయ్యాయి.

## గ్రూప్ 1 పరీక్షలు యథాతథం

- హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక తీర్పు
- హైకోర్టు డివిజన్ బెంచ్‌కు వెళ్లిన అభ్యర్థులకు ఎదురుదెబ్బ
- ఇప్పటికే గ్రూప్ 1 పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు
- జీవో 29 రద్దు చేయాలని ఇప్పటికే పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్
- అది సోమవారం విచారణకు రానుంది.



## సల్మాన్ ఖాన్ కు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు

- 'బాబా సిద్దిఖీ హత్య కంటే దారుణంగా..'
- ఈ సారి ముంబై ట్రాఫిక్ పోలీసుల వాట్సాప్ నంబర్ కు ఈ బెదిరింపు సందేశం వచ్చింది.



ముంబై ట్రాఫిక్ పోలీసుల వాట్సాప్ నంబర్ కు వచ్చిన ఒక బెదిరింపు సందేశంలో.. తమకు రూ. 5 కోట్లు ఇవ్వాలని లేదంటే, బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ ను దారుణంగా హత్య చేస్తామని ఉంది. డబ్బులు ఇవ్వకపోతే బాబా సిద్ధిఖీ కంటే సల్మాన్ ఖాన్ పరిస్థితి దారుణంగా ఉంటుందని బెదిరించారు.

## నన్ను చంపేస్తామని బెదిరించినవారే చచ్చారు

- తెలంగాణలో ఉన్న 10 మంది ఎమ్మెల్యేలపై కోర్టులో తాను కేసులు వేశానని
- ఆ కేసులు వెనక్కి తీసుకోవాలని తనకు బెదిరింపులు వస్తున్నాయని
- తనకు హాని తలపెట్టాలని చూసిన వారు చచ్చిపోతారని
- కేఏ పాల్ శాపనార్థాలు



2లో

## అదానీ గ్రూప్ రూ. 100 కోట్ల విరాళం

- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం
- ఆ సంస్థ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి రూ.100 కోట్ల చెక్కును అందజేశారు.



## దసరా పండక్కి దుమ్మురేపిన ఆర్టీసీ

# కళ్లు చెదిరేలా ఆదాయం

- 15 రోజుల్లో 7 కోట్లకుపైగా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల ద్వారా తమ గమ్యస్థానాలకు చేరారని..
- ఫలితంగా రూ.300 కోట్లకుపైగా ఆదాయం ఆర్టీసీ ఖజానాలోకి వచ్చి చేరినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.
- ఈనెల 1 వ తేదీ నుంచి 16 రోజుల్లో 11 డిపోల పరిధిలో 980 బస్సులు నడపగా.. 61.12 లక్షల మంది ప్రయాణించారు.



సాధారణంగా పండగల సందర్భంగా ఆర్టీసీలో ప్రయాణికుల రద్దీ ఉంటుంది. ఇక తెలంగాణలో పెద్ద పండగలైన బతుకమ్మ, దసరా అంటే జనం భారీగా ప్రయాణాలు చేస్తూనే ఉంటారు. ఈ సమయంలోనే ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుండగా.. ఆదాయం కూడా భారీగానే ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఈసారి పండగల సీజన్‌లో కూడా తెలంగాణ ఆర్టీసీకి భారీగా వసూళ్లు వచ్చాయి. ఈనెల 1 నుంచి 15వ తేదీ మధ్య 15 రోజుల్లోనే కోట్లమంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయగా.. రూ.300 కోట్లకు పైగా ఆర్టీసీకి ఆదాయం వచ్చింది. దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా అక్టోబర్ 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 7 కోట్ల 7 లక్షల 73 వేల మంది ప్రయాణికులు ఆర్టీసీలో ప్రయాణించినట్లు టీజీఎస్ఆర్టీసీ వర్గాలు వెల్లడించాయి. ఫలితంగా ఈ 15 రోజుల్లో ఆర్టీసీకి రూ.307.16 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపాయి. ఇక ఈ బతుకమ్మ, దసరా పండగల వేళ.. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా పండగ రద్దీ కోసం 10, 512 అదనపు బస్సులను తిప్పినట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. ఇక తెలంగాణలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దసరా ఆదాయంలో నెంబర్ వన్‌గా నిలిచిందని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ వి.శ్రీదేవి వెల్లడించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 15 రోజుల్లోనే రూ.39.22 కోట్ల ఆదాయం సమకూర్చి ఆల్ టైం రికార్డ్ నెలకొల్పినట్లు ఆమె తెలిపారు. మొత్తం 740 ప్రత్యేక బస్సులతో.. 52.73 లక్షల కిలోమీటర్లను నడిపినట్లు చెప్పారు.

అదే సమయంలో 69.83 లక్షల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చినట్లు వివరించారు. కేవలం ఒక్క 14వ తేదీన 4.97 లక్షల మంది ప్రయాణించగా..రూ.3.33 కోట్ల ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. కరీంనగర్ రీజియన్‌లో పండగకు రూ.31.50 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈనెల 1 వ తేదీ నుంచి 16 రోజుల్లో 11 డిపోల పరిధిలో 980 బస్సులు నడపగా.. 61.12 లక్షల మంది ప్రయాణించారు. దాదాపు రోజుకు 4 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చామని.. రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపించినట్లు చెప్పారు.

# సరా పండక్కి దుమ్మురేపిన ఆర్టీసీ

సాధారణంగా పండగల సందర్భంగా ఆర్టీసీలో ప్రయాణికుల రద్దీ ఉంటుంది. ఇక తెలంగాణలో పెద్ద పండగలైన బతుకమ్మ, దసరా అంటే జనం భారీగా ప్రయాణాలు చేస్తూనే ఉంటారు. ఈ సమయంలోనే ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుండగా.. ఆదాయం కూడా భారీగానే ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఈసారి పండగల సీజన్‌లో కూడా తెలంగాణ ఆర్టీసీకి భారీగా వసూళ్లు వచ్చాయి. ఈనెల 1 నుంచి 15వ తేదీ మధ్య 15 రోజుల్లోనే కోట్లమంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయగా.. రూ.300 కోట్లకు పైగా ఆర్టీసీకి ఆదాయం వచ్చింది. దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా అక్టోబర్ 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 7 కోట్ల 7 లక్షల 73 వేల మంది ప్రయాణికులు ఆర్టీసీలో ప్రయాణించినట్లు టీజీఎస్ఆర్టీసీ వర్గాలు వెల్లడించాయి. ఫలితంగా ఈ 15 రోజుల్లో ఆర్టీసీకి రూ.307.16 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపాయి. ఇక ఈ బతుకమ్మ, దసరా పండగల వేళ.. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా పండగ రద్దీ కోసం 10, 512 అదనపు బస్సులను తిప్పినట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. ఇక తెలంగాణలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దసరా ఆదాయంలో నెంబర్ వన్‌గా నిలిచిందని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ వి.శ్రీదేవి వెల్లడించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 15 రోజుల్లోనే రూ.39.22 కోట్ల ఆదాయం సమకూర్చి ఆల్ టైం రికార్డ్ నెలకొల్పినట్లు ఆమె తెలిపారు. మొత్తం 740 ప్రత్యేక బస్సులతో.. 52.73 లక్షల కిలోమీటర్లను నడిపినట్లు చెప్పారు.

అదే సమయంలో 69.83 లక్షల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చినట్లు వివరించారు. కేవలం ఒక్క 14వ తేదీన 4.97 లక్షల మంది ప్రయాణించగా..రూ.3. 33 కోట్ల ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. కరీంనగర్ రీజియన్‌లో పండగకు రూ.31.50 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈనెల 1 వ తేదీ నుంచి 16 రోజుల్లో 11 డిపోల పరిధిలో 980 బస్సులు నడపగా.. 61.12 లక్షల మంది ప్రయాణించారు. దాదాపు రోజుకు 4 లక్షల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చామని.. రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపించినట్లు చెప్పారు.

# నన్ను చంపేస్తామని బెదిరించినవారే చచ్చారు


ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను చంపాలని చూసిన వారు ప్రపంచంలో ఉన్నవారు అందరూ చచ్చారని తెలిపారు. మీరు చనిపోవాలి అనుకుంటే.. తనను చంపాలని ఆలోచన తెచ్చుకోవాలని సెటైర్లు వేశారు. ఈ సందర్భంగా తనను చంపాలని బెదిరింపు కాల్స్ చేస్తున్న వారికి గట్టిగా హెచ్చరికలు చేస్తూనే వారికి శాపనార్థాలు పెట్టారు. తాను తెలంగాణలో పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై కేసులు వేశానని.. అయితే వారు డిస్క్వాలిఫై అయ్యే అవకాశాలు ఉన్నాయని.. అందుకే తనకు బెదిరింపులు వస్తున్నట్లు కేఏ పాల్ వెల్లడించారు. "నేను దేవుడు పంపగా వచ్చాను. మంచి చేయడానికి వచ్చాను. ప్రజల కొరకు పోరాటం చేయడానికి వచ్చాను. అలాంటిది నా మీద మీరు కుట్రలు పన్నుతారా. నాకు ఉన్న సెక్యూరిటీని కూడా తొలగించాను. ప్రభుత్వం నాకు సెక్యూరిటీ ఇస్తా అంటోంది. కానీ నాకు సెక్యూరిటీ ఆ దేవుడే. నన్ను చంపాలనుకున్నవారు కలలో కూడా బాగుపడరు. నన్ను చంపాలని ప్రయత్నిస్తున్న ప్రతీ ఒక్కరు చస్తారు. చచ్చిన తర్వాత మీరు నరకానికి వెళ్తారు. నేనైతే స్వర్గానికి వెళ్తాను. ఎందుకంటే నేను పుట్టిన తర్వాత అంతా మంచే చేశాను. అనాథలు, వితంతువులను ఆదుకున్నాను. యువతకు ట్రైనింగ్ ఇచ్చాను. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధాలు ఆపి శాంతిని నెలకొల్పాను" అంటూ కేఏ పాల్ తీవ్ర శాపనార్థాలు పెట్టారు.ఇక తెలంగాణలో గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారని.. అయితే వాళ్లకు ఒక నెల, రెండు నెలలు సమయం ఇస్తే తప్పేంటని కేఏ పాల్ ప్రశ్నించారు. హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 7 హామీలను అక్కడి ప్రజలు నమ్మలేదని.. అందుకే ఓడించారని మండిపడ్డారు. తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వాలు అమలు చేయట్లేదని ఆరోపించాన్నారు ఇక తాను సీఎం రేవంత్ రెడ్డితో ఉంటే రాష్ట్రానికి మంచి జరుగుతుందని కేఏ పాల్ వెల్లడించారు. ఆయన దక్షిణ కొరియాకు వెళ్లి కూడా టూరిస్ట్‌గా తిరిగివచ్చాడే తప్ప.. తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి మేలు చేయలేదని విమర్శించారు. ప్రపంచంలో డబ్బు ఎక్కువైతే.. మన దగ్గర దరిద్రం ఎక్కువైందని కేఏ పాల్ పంచ్‌లు వేశారు.

# స్కిల్స్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ రూ. 100 కోట్ల విరాళం

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ రూ. 100 కోట్ల విరాళం ప్రకటించింది. ఈ మేరకు అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ%శౌ% శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి చెక్కున అందజేశారు. విద్యార్థులు, యువతలో నైపుణ్యాలను మెరుగుపరిచి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ యూనివర్శిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రైవేటు పారిశ్రామిక సంస్థల భాగస్వామ్యంతో నెలకొల్పారు. ఈ యూనివర్శిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహేంద్ర ఛైర్మన్ గా ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రాష్ట్రంలో చేపట్టిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (%×ూఖ%) అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. తొలి విడతగా తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ ప్రాథమికంగా మూడు స్కూల్స్‌ను, వాటిల్లో నాలుగు కోర్సులను ప్రారంభిస్తున్నట్టు వర్శిటీ ప్రకటించింది. లాజిస్టిక్స్ అండ్ ఈ-కామర్స్, హెల్త్‌కేర్, స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ అండ్ లైఫ్ సైన్సెస్‌ను ఈ ఏడాది నుంచే ప్రారంభిస్తోంది. వీటిల్లో లాజిస్టిక్స్ అండ్ ఈ -కామర్స్ స్కూల్ కింద వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్, కీ కన్సయినర్ ఎగ్జిక్యూటివ్ కోర్సులు, హెల్త్‌కేర్‌లో భాగంగా ఫినిషింగ్ స్కిల్స్ ఇన్ నర్సింగ్ ఎక్సలెన్స్, ఫార్మాస్యూటికల్స్ అండ్ లైఫ్ సైన్సెస్ కింద ఫార్మా అసోసియేట్ ప్రోగ్రామ్ కోర్సుల్లో చేరే విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ కోర్సుల్లో చేరాలనుకునే అర్హులైన విద్యార్థులు అక్టోబర్ 29 లోగా చేరాల్సి ఉంటుంది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్ %ష్ట్రజూం://ఎఅంబ.అఅ% ద్వారా దరఖాస్తు చేసుకోవాలని యూనివర్సిటీ తెలిపింది. నవంబర్ 4వ తేదీ నుంచి ఈ కోర్సులు ప్రారంభమవుతాయి. తాత్కాలికంగా %ఎఎఎవతీఖుఝఎ% గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా (%జుూజ×%) నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ క్యాంపస్‌లలో ఈ కోర్సులను నిర్వహిస్తారు. లాభాపేక్ష లేకుండా స్వయం ప్రతిపత్తి ఉండేలా ఈ యూనివర్శిటీని ఏర్పాటు చేసేలా తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. మూడు నాలుగేండ్ల కాల వ్యవధి ఉండే డిగ్రీ కోర్సులతో పాటు ఏడాది డిప్లొమా, మూడు నుంచి నాలుగు నెలల వ్యవధి ఉండే సర్టిఫికెట్ కోర్సులు ఇందులో నిర్వహిస్తారు. తెలంగాణలో అభివృద్ధి చెందుతున్న వివిధ రంగాలు, పరిశ్రమల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులను ఎంపిక చేశారు. మొత్తం 17 ప్రాధాన్య రంగాలను గుర్తించారు.

# సల్మాన్ ఖాన్ కు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు

సల్మాన్ ఖాన్ ను హత్య చేస్తామని గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరించింది."ఈ బెదిరింపులను తేలిగ్గా తీసుకోవద్దు. సల్మాన్ ఖాన్ జీవించి ఉండాలనుకుంటే, లారెన్స్ బిష్ణోయ్ తో శత్రుత్వానికి ముగింపు పలకాలి. అందుకు రూ.5 కోట్లు చెల్లించాలి. డబ్బులు ఇవ్వకపోతే బాబా సిద్ధిఖీ కంటే సల్మాన్ ఖాన్ పరిస్థితి దారుణంగా ఉంటుంది" అని ఆ వాట్సాప్ సందేశంలో బెదిరించారు. ఈ మెసేజ్ పై దర్యాప్తు ప్రారంభించినట్లు ముంబై పోలీసులు తెలిపారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ (66)ని అక్టోబర్ 12 రాత్రి ముంబైలోని బాంద్రాలోని తన ఎమ్మెల్యే కుమారుడు జీషన్ సిద్ధిఖీ కార్యాలయం వెలుపల కాల్చి చంపారు. ఆయనపై కాల్పులు జరిపిన హరియాణాకు చెందిన గుర్మైల్ బల్జిత్ సింగ్ (23), ఉత్తరప్రదేశ్ కు చెందిన ధర్మరాజ్ రాజేష్ కశ్యప్ (19)లతో పాటు, పుణెకు చెందిన హరిశ్ కుమార్ బలక్రామ్ నిసాద్ (23), ప్రవీణ్ లోంకర్ లను పోలీసులు అరెస్టు చేశారు. సల్మాన్ ఖాన్ హత్యకు కుట్ర పన్నారని ఈ ఏడాది ఏప్రిల్ 24న నవీ ముంబై పోలీసులు 18 మంది నిందితులు, బిష్ణోయ్ ముఠాకు చెందిన ఇతరులపై కేసు నమోదు చేశారు. ముంబైలోని సల్మాన్ ఖాన్ బాంద్రా నివాసం వెలుపల బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు కాల్పులు జరిపిన తర్వాత ఈ పరిణామం చోటుచేసుకుంది. గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్, అతని సోదరుడు అన్మోల్, సంపత్ నెహ్రా, గోల్డీ బ్రార్, రోహిత్ గోధారాలను నిందితులుగా ఎఫ్ఐఆర్ లో చేర్చారు. ఈ కేసులో నవీ ముంబై పోలీసులు ఐదుగురు బిష్ణోయ్ ముఠా సభ్యులను అరెస్టు చేశారు. వారు ధనంజయ్ అలియాస్ అజయ్ కశ్యప్ అలియాస్ నహ్వీ, గౌరవ్ భాటియా, వాస్పి ఖాన్ అలియాస్ వసీం చిక్నా, రిజ్వాన్ ఖాన్ అలియాస్ జావేద్, దీపక్ హవా సింగ్ అలియాస్ జాన్. జూన్ నెలలో నవీ ముంబైలోని పన్వేల్ సమీపంలోని తన ఫాంహౌస్ కు వెళుతుండగా సల్మాన్ ఖాన్ పై కాల్పులు జరపాలని నిందితులు కుట్ర పన్నినట్లు పోలీసులు పేర్కొన్నారు. సల్మాన్ ఖాన్ తరచూ వెళ్లే బాంద్రా నివాసం, పన్వేల్ ఫాంహౌస్, సినిమా షూటింగ్



లొకేషన్ల వద్ద సల్మాన్ ఖాన్ కదలికలను గుర్తించి, రెక్కీ నిర్వహించడానికి లారెన్స్ బిష్ణోయ్, సంపత్ నెహ్రా ముఠాలు సుమారు 60 నుంచి 70 మంది సభ్యులను నియమించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నిందితులు మైనర్లను షార్ప్ షూటర్లుగా ఉపయోగించడానికి ప్రయత్నిస్తున్నారని, పాకిస్తాన్ నుండి ఆయుధాలను ఉపయోగిస్తున్నారని అధికారులు తెలిపారు. తనను, తన కుటుంబ సభ్యులను చంపాలనే ఉద్దేశంతోనే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ తన నివాసంలో కాల్పులు జరిపిందని తాను భావిస్తున్నట్లు సల్మాన్ ఖాన్ పోలీసులకు తెలిపాడు. సల్మాన్ ఖాన్ ను చంపేందుకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కుట్ర పన్నినట్లు నవీ ముంబై పోలీసులు ప్రకటించిన మరుసటి రోజే సల్మాన్ ఖాన్ కు ఈ బెదిరింపు సందేశం వచ్చింది. నిందితుడు సుఖా అలియాస్ సుఖ్బీర్ బల్బీర్ సింగ్ ను హర్యానాలోని పానిపట్లో పన్వేల్ టౌన్ పోలీసుల బృందం (నవీ ముంబైలో) బుధవారం అరెస్టు చేసింది. సల్మాన్ ఖాన్ ను చంపేందుకు బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు కాంట్రాక్ట్ ఇచ్చినట్లు పోలీసు అధికారులు తెలిపారు. సుఖ్బీర్ సింగ్ పాకిస్తాన్ లో ఉన్న తన హ్యాండ్లర్ డోగర్ తో టచ్ లో ఉన్నాడని తెలిపారు. లారెన్స్ బిష్ణోయ్ ముఠా సభ్యులతో కలిసి సల్మాన్ ఖాన్ ను హతమార్చేందుకు పాకిస్థాన్ నుంచి వచ్చిన ఏకే-47లు, ఎం16లు, ఏకే92లు వంటి ఆయుధాలను ఉపయోగించాలని ప్లాన్ వేశాడు. నవీ ముంబైకి తీసుకువచ్చిన తర్వాత అతడిని కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు తెలిపారు. ఎన్సీపీ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్య కేసులో సుఖ్బీర్ సింగ్ ను కూడా నవీ ముంబై పోలీసులు విచారించనున్నారు.

# తొలిమెట్టు తడబాటు

ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు తొలిమెట్టు కార్యక్రమం అమలు చేస్తారు. మౌలిక భాష, గణిత సామర్థ్యాల సాధనకు అవసరమైనట్లుగా వారంలో ఐదు రోజుల పాటు బోధన చేసి, ఒక రోజు పరీక్ష నిర్వహించాలి. బేస్‌లైన్ టెస్ట్ నిర్వహించి విద్యార్థులను విభజించి కృత్యాల బోధన చేపట్టాలి. పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు, స్లిప్ టెస్ట్, రాత పనులు అంతర్భాగంగా నిర్వహించాలి. సంబంధిత వివరాలను యాప్‌లో నమోదు చేయాలి. ఈ ప్రక్రియంతా జిల్లాలోని పాఠశాలల్లో నామమాత్రంగా నిర్వహిస్తున్నారనే అభియోగాలు ఉన్నాయి. విద్యా సంవత్సరంలో 220 రోజుల పనిదినాలు ఉండగా, 140 రోజులు బోధనాభ్యాసన ప్రక్రియ నిర్వహించాలి. వారానికి ఐదు రోజులు బోధనాభ్యాసం, ఒక రోజు మూల్యాంకనం, పునరాభ్యాసం చేయించాలి. విద్యార్థులంతా భాగస్వాములు అయ్యేలా వార్షిక, అర్ధవార్షిక, త్రైమాసిక, రోజువారి కాలాంశం లేదా పీరియడ్ ప్రణాళిక రూపొందించాలి.

**బదిలీలు, పదోన్నతులతో బ్రేక్....**

ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులతో కార్యక్రమం అమలుకు బ్రేక్ పడింది. అధికారులంతా బీజీగా ఉన్నందున పర్యవేక్షణ కొరవడింది. ఈ ఏడాది తొలిమెట్టు అమలుపై ఉపాధ్యాయులకు శిక్షణే ఇవ్వలేదు. జిల్లాలో 655 పాఠశాలలను కార్యక్రమం కోసం ఎంపిక చేయగా 14,836 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంది. సింహభాగం స్కూళ్లలో సంపూర్ణంగా అమలు కావడం లేదు. దీంతో చదవడం, రాయడం, లెక్కలు చేయడంలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించే ప్రక్రియ అటకెక్కినట్లయింది.

# గ్రూప్ 1 పరీక్షలు యథాతథం

తెలంగాణలో గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించేందుకు లైన్ క్లియర్ అయింది. ఈ నెల 21వ తేదీ నుంచి గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలని అభ్యర్థులు వేసిన పిటిషన్లను ఇప్పటికే సింగిల్ బెంచ్ కొట్టివేయగా.. వారు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఈ సందర్భంగా విచారణ జరిపిన హైకోర్టు డివిజన్ బెంచ్.. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సమర్థించింది. దీంతో యథావిధిగా సోమవారం నుంచి తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు.. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణకు సంబంధించి.. ఈనెల 15వ తేదీన తెలంగాణ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలకు సంబంధించి దాఖలైన పిటిషన్లను హైకోర్టు సింగిల్ బెంచ్ కొట్టివేసింది. సింగిల్ బెంచ్ తీర్పు వచ్చిన రెండు రోజుల తర్వాత అభ్యర్థులు మళ్లీ కోర్టు మెట్లెక్కారు. అయితే సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ముగ్గురు అభ్యర్థులు డివిజన్ బెంచ్ ముందు అప్పీల్ చేశారు. తాజాగా సింగిల్ బెంచ్ తీర్పును సమర్థించిన డివిజన్ బెంచ్.. పరీక్షల నిర్వహణకే మొగ్గు చూపింది. తెలంగాణ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలకు మొత్తం 31,382 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. జూన్ 9వ తేదీన నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షకు మొత్తం 3.02 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. మరోవైపు.. గ్రూప్ 1 అభ్యర్థులు ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జీవో 29ను రద్దు చేయాలని పిటిషన్ దాఖలు చేశారు. జీవో 29 వల్ల జరిగే నష్టాన్ని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌కు.. తమ లాయర్ వివరించినట్లు అభ్యర్థులు పేర్కొన్నారు. అయితే అక్టోబర్ 21వ తేదీన మొదటి కేసుగా తీసుకొని విచారిస్తామని సుప్రీంకోర్టు వాయిదా వేసినట్లు తెలిపారు. జీవో 55నే అమలు చేయాలని కోరినా.. సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చే లోపే జీవో 29ను రద్దు చేయాలని గ్రూప్ 1 అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

# సింగరేణి ఉద్యోగ నియామక ఫలితాలు విడుదల

ఈ నోటిఫికేషన్ ఫిబ్రవరి నెలలో విడుదలైంది.ఇందులో ఎగ్జిక్యూటివ్ క్యాడర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీ (మైనింగ్) పోస్టులు 139, మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఐఈ) – 10, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ –10, మేనేజ్‌మెంట్ ట్రైనీ (హైడ్రో%–%జియాలజిస్ట్) – 02, మేనేజ్‌మెంట్ ట్రైనీ (సివిల్) –18, మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఎఫ్ అండ్ ఏ) – 22, మేనేజ్‌మెంట్ ట్రైనీ (పర్సనల్) – 22, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ – 3, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ – 30 ఉన్నాయి. నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్‌లో సబ్ ఓవర్సీస్ ట్రైనీ (సివిల్) – 16 పోస్టులు ఉన్నాయి. సింగరేణిలో 272 ఎక్స్‌టర్నల్ ఉద్యోగాల భర్తీకి ఈ ఏడాది జులైలో పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు సంబంధించిన కీలు కూడా వచ్చాయి. తాజాగా ఈ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను సింగరేణి సంస్థ వెల్లడించింది. వెబ్ సైట్ లో ఫలితాల జాబితాను పొందుపరిచినట్లు అధికారులు ప్రకటించారు. సింగరేణి సంస్థలో 272 ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల భర్తీకి రెండు రోజులపాటు పరీక్షలను నిర్వహించారు. జులై 20, 21 తేదీల్లో 12 కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షలకు 12,045 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు.



